# తెలుగు (TELUGU)

## (205)

## అభ్యసన మూల్యాంకనం I

## Assignment - I

## (పాఠాలు 1 నుండి 9)

## (Lessons 1 to 9)

మొత్తం మార్కులు : 25

Max. Marks : 25

సూచన : (1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు తప్పక రాయవలెను. మార్కులు అన్నిటికీ సమానం.

(2) సమాధాన పత్రంలోని పై భాగంలో మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు, అధ్యయన కేంద్రం పేరు, విషయం (సబ్జెక్టు) మొదలైనవి రాయండి.

1. కింది పద్యభాగాలను చదివి, వాటి కింద ఇచ్చిన ప్రశ్నల్లో ***రెండింటికి*** 60–80 పదాలకు మించకుండా జవాబు రాయండి.

(అ) కల్ల-నిజములను ఎలా తెలుసుకోవాలని సుమతి శతకకారుడు చెప్పాడు?

(ఆ) 'కొంచెమైనా అది తక్కువ కాద'ని వేమన్న దేనిని ఎలా వివరించాడు?

(ఇ) మానవులకు నశించని భూషణమేమిటో వివరిస్తూ మీ సోదరునికి ఒక లేఖ రాయండి.

2. కింది వానిలో ***రెండింటికి*** 60-80 పదాలకు మించకుండా జవాబు రాయండి.

(అ) ఈ కింది పదాలకు వ్యుత్పత్త్యర్థాలను రాయండి.

1. అంబుధి. 2. స్రవంతి. 3. పురుషోత్తముడు. 4. ముముక్షువు. 5. నిర్జరులు.

6. పుత్రుడు. 7. భూరుహము. 8. ధరాధరం. 9. నృపాలుడు. 10. దినమణి

(ఆ) రాత సమాజ జీవనంలో కట్టుబాటుని తెస్తుందని ఎలా చెప్పగలం? రాయడం కూడా భాష అవుతుందా? వివరించండి.

(ఇ) స్పర్ధ, వైరాన్ని ఎక్కడ పూనుకోవాలని గురజాడ బోధించారు? ఎందుకలా బోధించారు?

3. కింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

కులమతాలు మానవతకు భంగం కలిగించేవిగా ఉంటున్నాయా? వివరించండి.

లేదా

బోయి భీమన్న గురించి నీకు తెలిసినది క్లుప్తంగా రాసి ఈ కింది పద్యాలకు భావార్థం రాయండి.

నీ మనసే నీ దైవం
నీ ప్రజ్ఞే నీ ప్రగతి,
నీవే నీ జాతి నిర్మాతవు
నీవే నీ సుఖశాంతుల కర్తవు;

ఫలవృక్షం పెంచేవా
ఫలములారగించేవు,
ముళ్ళమొక్క నాటేవా
ముళ్ళు గుచ్చి వగచేవు;

నీకు నీవె దాసోహం
నీకు నీవె అభయంకరం
నీ పరిశ్రమే నీ సౌభాగ్యం
నీవే నీకు సమస్తం

4. కింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

లౌకికానుభవానికి అలౌకిక కారణాలని విశ్వాసమాత్రంగా ఆమోదించడం శాస్త్ర దృష్టికి విరుద్ధమని ఎలా చెప్పగలం? మీకు కలిగిన ఒక అనుభవాన్ని ఉదాహరణగా ఇవ్వండి.

లేదా

ఎంతోమంది మహాంధ్రం కావాలని కన్న కలలకు, 'నాకు కావలే మహాంధ్రోర్వర.......;' అని దాశరథి వంటి ఆ నాటి కవులు రూపకల్పన చేసి, చివరకు దానిని సాధించారు. ఈ సందర్భంలో నేడు వినవస్తున్న ప్రత్యేక తెలంగాణవాదం ఎంత వరకు సమంజసమో మీ అభిప్రాయం తెలపండి.

**5. ప్రాజెక్టు పని**

చెట్ల పరిరక్షణ పర్యావరణ సంరక్షణకు ఎలా అవసరమో కింది అంశాల ఆధారంగా వివరించండి.

1. అడవులు నరికివేయడం వల్ల కలుగుతున్న నష్టాలు.
2. ప్రకృతికి చెట్ల వలన కలిగే ఉపయోగాలు.
3. చెట్ల వలన మానవునికి కలిగే ఉపయోగాలు.
4. చెట్ల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు.
5. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు - అవి విజయవంతం కావడానికి అనుసరించవలసిన విధానాలు.

# తెలుగు (TELUGU)

# (205)

## అభ్యసన మూల్యాంకనం II

## Assignment - II

## పాఠాలు 10 నుండి 17

## (Lessons 10 to 17)

**మొత్తం మార్కులు : 25**
Max Marks : 25

**సూచన :** (1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు తప్పక రాయవలెను. మార్కులు అన్నిటికీ సమానం.

(2) సమాధాన పత్రంలోని పై భాగంలో మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు, అధ్యయన కేంద్రం పేరు, విషయం (సబ్జెక్టు) మొదలైనవి రాయండి.

1. కింది ప్రశ్నల్లో రెండింటికి 60-80 పదాల్లో జవాబు రాయండి.

(అ) అజంతా గుహలలో కానవస్తున్న చిత్రకళా వైశిష్ట్యాన్ని వివరించి మీకు తెలిసిన ఒక చిత్రకారుని గురించి రెండు వాక్యాలు రాయండి.

(ఆ) గాంధీజీ గురించి జాషువా రాసిన

‘తెలుపు వన్నె కుల భేద పరమైన
సీమ పెద్దపులికి చెలిమి గరపి
భరత సుప్రతిష్ఠ బహుదేశముల మీద
చల్లినాడు మాట చెల్లితీర’ అను పద్యం చదివి నేటి రాజకీయ నేతలు ఎలా స్పందిస్తారో ఊహించి రాయండి.

(ఇ) కింది జాతీయాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి.

1. దీపం పెట్టు 2. పండ్లు నూరు. 3. ఆచంద్రతారార్కము. 4. బీజం నాటు. 5. గడగడలాడించడం

2. కింది వాటిలో <u>రెండు</u> ప్రశ్నలకు 60-80 మాటల్లో జవాబు రాయండి.

(అ) తాళ్ళపాక తిమ్మక్క పాఠం ఆధారంగా తిమ్మక్క రచనా సౌందర్యాన్ని పరిచయం చేయండి.

(ఆ) శివతాండవ సమయంలో ప్రకృతి ఎలా పరవశించింది?

(ఇ) శ్రీరాముడు విల్లు విరిచి సీతను వివాహమాడిన తీరును వర్ణించండి.

3. కింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

మీ పాఠ్యభాగం ఆధారంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సమగ్రంగా ఉన్నాయా? వివరించండి.

లేదా

'విజయనగర సామ్రాజ్యం' పాఠం ఆధారంగా ఆనాడు జరిగిన వ్యాపార విధానాన్ని పేర్కొనండి.

4. కింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

'దుర్గాబాయి ఆదర్శ మహిళ' అని ఎలా చెప్పగలరో వివరించి నేడు మీకు తెలిసిన ఒక ఆదర్శ మహిళను గురించి క్లుప్తంగా తెల్పండి.

లేదా

ఈ కింది పదాలను విడదీసి సంధి పేరు రాయండి.

1. ఆంధ్రోదయం. 2. ఏకైక. 3. జలదాంగన. 4. చాపమెక్కిడిన. 5. నిజంబుసెప్పి.

5. <u>ప్రాజెక్టు పని</u>

ప్రస్తుత సమాజంలో పలువురు బాలలు పోలియో వ్యాధికి గురవుతున్నారు. పోలియో వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. పోలియో వ్యాధి నివారణకు ఈ చర్యలు సరిపోవడం లేదని, వీటితో ఇంకా ప్రభుత్వేతర సంస్థల సహకారం కూడా అవసరమని నిపుణులు భావిస్తున్నారు. దీని కొరకు ఇంకా తీసుకోవలసిన అదనపు చర్యలను సూచించండి. దీని కొరకు మీరు పోలియో వ్యాధికి సంబంధించిన సమాచారాన్ని వైద్యుల నుండి, ఆసుపత్రుల నుండి సేకరించి మీ సూచనలను వివరించండి.

# తెలుగు (TELUGU)

## (205)

## అభ్యసన మూల్యాంకనం III

## Assignment - III

## (పాఠాలు 18 నుండి 25 + నవలిక)

## (Lessons 18 to 25 + Navalika)

**మొత్తం మార్కులు : 25**

Max. Marks : 25

**సూచన :** (1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు తప్పక రాయవలెను. మార్కులు అన్నిటికీ సమానం.

(2) సమాధాన పత్రంలోని పై భాగంలో మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు, అధ్యయన కేంద్రం పేరు, విషయం (సబ్జెక్టు) మొదలైనవి రాయండి.

1. కింది ప్రశ్నల్లో **రెండింటికి** 60-80 మాటల్లో జవాబు రాయండి.

(అ) పరిశ్రమలు పర్యావరణ క్షీణతకు ఎలా కారణమవుతున్నాయి?

(ఆ) ప్రహ్లాద చరిత్ర ఆధారంగా ఆ నాటి విద్యావిధానాన్ని పరిశీలించి దానికి, నేటి విద్యావిధానానికి గల తేడాలను గుర్తించండి.

(ఇ) కింది పదాలకు విగ్రహవాక్యం రాసి సమాసం పేరు రాయండి.

1. ముసలి కొంగ 2. రామబాణము. 3. ధర్మార్థంబులు. 4. రమాపతి. 5. ముల్లోకములు.

2. కింది ప్రశ్నల్లో ***రెండింటికి*** 60-80 మాటల్లో జవాబు రాయండి.

(అ) 'ఎన్నికల భాగోతం' పాఠం ఆధారంగా ఎన్నికల సమయంలో జరుగుతున్న వివిధ రకాల మోసాలను పేర్కొనండి. ప్రస్తుత దేశ పరిస్థితులలో ఏమైనా మార్పు వచ్చిందా? వివరించండి.

(ఆ) తుల్యభాగానదిలో స్నానం చేయడానికి ఏయే సమయాలు ఉత్తమమైనవని మహర్షులు తెలిపారు? మరియు మీకు తెలిసిన ఒక ప్రముఖ నదిని గురించి క్లుప్తంగా పేర్కొనండి.

(ఇ) 'చదువని వాడజ్ఞుండగు
జదివిన సదసద్వివేక చతురత కలుగుం
జదువగ వలయును జనులకు
జదివించెద నార్యులొద్ద జదువుము తండ్రీ' ఈ పద్యం భావం రాసి గణవిభజన చేసి ఏ పద్యపాదమో తెలపండి.

3. కింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

ప్రాచీన, ఆధునిక క్రీడలను వివరించి, క్రీడల్లో భారత దేశపు స్థానాన్ని వివరించండి.

లేదా

మీరు చదివిన ఏదైనా ఒక నీతి కథను వివరించి ఆ కథతో కొంగ ఎండ్రి కథకు గల సామ్య/భేదాలను వివరించండి.

4. కింది ప్రశ్నకు 250 మాటల్లో జవాబు రాయండి.

ఓడ ప్రయాణంలో పార్వతీశానికి కలిగిన అనుభవాలను విశదీకరించండి.

లేదా

సమాచార-సాంకేతిక విప్లవంలో వస్తున్న ప్రగతిలో వున్న లాభ-నష్టాలను వివరించండి.

5. **ప్రాజెక్టు పని**

కింది అంశాల ఆధారంగా ఆధునిక తెలుగు సాహిత్యంలో వచ్చిన సాహిత్య ఉద్యమాలను వివరిస్తూ, ఆ ఉద్యమంలోని ప్రముఖుల రచనలను క్లుప్తంగా తెలపండి.

1. భావ కవిత్వోద్యమం
2. అభ్యుదయ కవిత్వోద్యమం
3. దిగంబర కవిత్వోద్యమం
4. స్త్రీవాద కవిత్వోద్యమం
5. దళితవాద కవిత్వోద్యమం